

ఎల్ నినోతో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 11 నవంబరు, 2026 | పేజీలు :08



ప్రత్యామ్నాయ పంటలవైపు...

- ఆయిల్ పామ్, కూరగాయలు, పప్పు ధాన్యాలు వేయాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల: ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ముందుకు వెళ్లాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. గంభీరావుపేట మండలం రాజేశ్వర్ రావునగర్‌లో కేతు బచావో అభియాన్ ఎల్ నినో ప్రభావం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఇటీవల ఆయిల్ పామ్ మొక్కలు నాటిన పలువురు రైతులను సన్మానించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సూపర్ ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు రైతులు వరి సాగు చేయవద్దని సూచించారు. వరి సాగు చేస్తే నీరు బాగా అవసరమని వెల్లడించారు. విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుందని, పొడి ఎండ వాతావరణంతో రానురాను భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని వివరించారు. గతంలో ఇక్కడ 5.96 మీటర్ల లోతులో ఉండేవని ప్రస్తుతం 8.39 మీటర్ల లోతులోకి భూగర్భ జలాలు పడిపోయాయని తెలిపారు. దీంతో విద్యుత్ వినియోగం 25 శాతం పెరిగిందని వెల్లడించారు. రైతులు మంచి ఆదాయం వచ్చే తక్కువగా వినియోగించే పంటలు సాగు చేయాలని సూచించారు. ఆయిల్‌ఫామ్‌లో మొదటి మూడు ఏండ్లు అంతర పంటలు సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ మొక్కలు ఇస్తామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయిల్‌ఫామ్‌కు టన్ను ధర ప్రస్తుతం 22 వేల 658 ఉందని తెలిపారు. అంతేకాకుండా దగ్గరలోని సిద్దిపేటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఉందని అన్నారు. ఆయిల్ ఫామ్ ఉత్పత్తులు సేకరించే కేంద్రం మండలంలోనే ఉందని గుర్తు చేశారు. ప్రతి ఇళ్లు, వ్యవసాయ క్షేత్రాల వద్ద నీటి, విద్యుత్ వృధాను అరికట్టారని పిలుపునిచ్చారు.

తెలంగాణ జలసిరి పనులు

వివిజి రామ్ జీ కింద జిల్లాలో తెలంగాణ జలసిరి పనులు ముమ్మురంగా సాగుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు నిర్మించాలని సూచించారు. రైతులు తమ వ్యవసాయక్షేత్రాల్లో పామ్ పాండ్‌లు నిర్మించుకోవాలని పేర్కొన్నారు. దీంతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని తరువాయి 2లో...



రైతు ధాన్యానికి భరోసా..
24 గంటల్లోనే నగదు జమ

- ఐకెపి, సింగిల్ విండో కేంద్రాల ద్వారా కొనుగోళ్లు ప్రారంభం
- సన్న వడ్లకు రూ.500 బోనస్..
- యాసంగిలో ఆరుతడి పంటల సాగుతో నీటి వనరుల పరిరక్షణకు సహకరించాలి
- ప్రభుత్వ విప్ విజయరమణ రావు

ప్రజాపక్షం/సుల్తానాబాద్: రైతుల పండించిన ప్రతి ధాన్యపు గింజకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తెలిపారు. సుల్తానాబాద్ మండలంలోని నర్సయ్యపల్లి, బొంతకుంటపల్లి, గర్రెపల్లి, భూపతిపూర్ గ్రామాల్లో ఐకెపి, సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మండలంలోని పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం, తూకం, రవాణా వంటి అంశాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్ అందిస్తున్నామని స్పష్టం చేశారు. రైతులను దళారుల మోసాల నుంచి కాపాడేందుకు ప్రభుత్వం పారదర్శకంగా ధాన్యం సేకరణ చేపడుతోందన్నారు.ఆరుతడి పంటల వైపు రైతులు దృష్టి సారించాలి. సూపర్ ఎల్ నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని విజయరమణ రావు సూచించారు. యాసంగి సీజన్‌లో అధిక నీటి అవసరం ఉన్న వరి సాగుకు బదులుగా తరువాయి 2లో...

అనర్హుల పరం ఇందిరమ్మ ఇళ్లు



స్పెషల్ బ్రాంచ్ కార్యాలయంలో సిపి తనిఖీ

వివిధ విభాగాల పనితీరుపై అధికారులతో సమగ్ర సమీక్ష



ప్రజాపక్షం/కొత్తపల్లి: స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని మంగళవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి వివిధ విభాగాలను పర్యవేక్షించి అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ప్రధానంగా పాస్‌పోర్ట్ వెరిఫికేషన్, ఉద్యోగ ధ్రువీకరణ, పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియపై ఆరా తీశారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్దేశిత గడువులోగా నిక్కచ్చిగా వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసి ధ్రువ పత్రాలు జారీ చేయాలని స్పష్టం చేశారు. అలాగే సోషల్ మీడియా విభాగం పనితీరు, ఫీల్డ్ అధికారుల కార్యచరణపై సమీక్షించి తరువాయి 2లో

స్పెషల్ బ్రాంచ్ కార్యాలయంలో సిపి తనిఖీ

(మొదటిపేజీ తరువాయి)

క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ సమాచారం సేకరణను వేగవంతం చేయాలని ఫీల్డ్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. కార్యాలయ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులపై సత్వరమే స్పందించాలని పలు కీలక సూచనలు చేశారు. ఈ తనిఖీలో ఏసీపీ శ్రీనివాస్, ఇన్స్‌పెక్టర్ అనిల్, డిఎవో విరాజ్‌తోపాటు ఎస్సైలు, ఇతర పోలీస్ అధికారులు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

ప్రత్యామ్నాయ పంటలవైపు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. కొందరు రైతులు వాటిలో చేపలు పెంచుతూ ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావంతో రైతులు నువ్వులు, వేరుశనిగ, ఆకు కూరలు, కూరగాయలు, పప్పు ధాన్యాలు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన అధికారి శరత్‌బాబు, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపిడివో రాజేందర్, సర్పంచ్ పిట్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

రైతు ధాన్యానికి భరోసా

(మొదటిపేజీ తరువాయి)

తక్కువ నీటితో అధిక దిగుబడులు ఇచ్చే మొక్కజొన్న, శెనగ వంటి ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ధాన్యం సేకరణ ప్రక్రియను ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నిర్వహించాలని అధికారులకు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. మహిళా సంఘం భవనాలకు భూమి పూజలు మండలంలోని పలు గ్రామాల్లో మహిళా సంఘాల భవనాల నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

రాయితీపై విత్తనాలు

ప్రజాపక్షం/పెగడపల్లి : మండలంలోని రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ రాయితీపై మొక్కజొన్న, పెసర విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ తెలిపారు. రబీ (యాసంగి) సీజన్‌లో పంటల సాగు కోసం నాణ్యమైన విత్తనాలను రాయితీ ధరలకు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మొక్కజొన్న డిహెచ్ఎం 206 రకం 4 కిలోల ప్యాకెట్ రూ.360, పెసర ఎంజిజి 385 రకం 4 కిలోల ప్యాకెట్ రూ.350 ధరకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విత్తనాలు పొందాలనుకునే రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డుతో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన కోరారు.

ఎల్ నినోతో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం మండల స్థాయి సమీక్ష సమావేశం మండల ప్రత్యేక అధికారి జయరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాకపోవడం, జలాశయాల్లో నీటి నిల్వలు తక్కువగా ఉండటంతో రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో రైతులకు వర్షాభావ పరిస్థితులపై అవగాహన కల్పించి, ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ శాఖల వారీగా అజెండా అంశాలను అధికారులు వివరించగా, ఆయా గ్రామాల సర్పంచులు స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సీహెచ్. గణేష్, తహసీల్దార్ బీఎస్ఎస్ వరప్రసాద్, ఏవో ఆకు రాజకుమార్, ఎంఈవో బండారి మధు, స్థానిక సర్పంచ్ బద్దం గోపి, విండో చైర్మన్ జిల్లాల పవన్, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



ప్రజాపక్షం/రాయికల్ : గ్రామాల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం సమీపంలో నూతనంగా రూ.10 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని అన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో పండుగ వాతావరణం నెలకొందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వీరాపూర్–రామాజీపేట రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాయికల్ మండలంలో ఇప్పటివరకు 911 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కాగా, 732 ఇళ్ల నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగు రామస్వామి, ఆత్మ చైర్మన్ కాటిపెళ్ళి గంగారెడ్డి, ఎఎంసీ చైర్మన్ రవీందర్ రావు, పిఏసిఎస్ చైర్మన్ ధీటీ రాజి రెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, ఎంపీడీవో చిరంజీవి, తహసీల్దార్ నాగార్జున, మాజీ సర్పంచ్ మల్లయ్య, ఉపసర్పంచ్ నర్సారెడ్డి, కిషన్ రావు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ స్వామి రెడ్డి, సీనియర్ నాయకులు కోల శ్రీనివాస్, బెజ్జంకి మోహన్, ప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ గన్నెరాజిరెడ్డి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సురేందర్ నాయక్, సర్పంచులు వార్డు సభ్యులు, రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయం

కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : జిల్లాలో బియ్యం కృత్రిమ కొరత సృష్టించకుండా, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించేలా వ్యాపారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బియ్యం అక్రమ నిల్వలకు పాల్పడినా, అధిక ధరలకు విక్రయించినా సంబంధిత వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్టోబర్ 30న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణ పరిధిలోని పలు హోల్‌సేల్, రిటైల్ బియ్యం దుకాణాల్లో క్షేత్రస్థాయి అధికారులు విస్తృత ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ తహశీల్దార్లు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు దుకాణాలు,గోదాముల్లోని బియ్యం నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు ధరల పట్టికలు, తూకాలు, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం బిపిటి/కెఎన్ఎం రకం బియ్యం మిల్లు వద్ద కిలో రూ.62, హోల్‌సేల్ ధర రూ.64, రిటైల్ ధర రూ.66గా, ఆర్ఎన్ఆర్/తెలంగాణ సోనా రకం బియ్యం మిల్లు వద్ద కిలో రూ.70, హోల్‌సేల్ ధర రూ.72, రిటైల్ ధర రూ.74గా, హెచ్ఎంటి/జై శ్రీరామ్ రకం బియ్యం మిల్లు వద్ద కిలో రూ.75, హోల్‌సేల్ ధర రూ.77, రిటైల్ ధర రూ.79గా నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి దుకాణం, మిల్లు ఎదుటవినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా రోజువారీ బియ్యం నిల్వ వివరాలు, ప్రభుత్వం నిర్ణయించిన విక్రయ ధరలతో కూడిన బోర్డును తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రేడ్ లైసెన్స్, జీఎస్టీ లైసెన్స్, ఎఫ్ఎస్ఎస్ఏఐ అనుమతిపత్రాలను తనిఖీ అధికారులకు చూపించేందుకు సిద్ధంగా ఉంచాలని, రోజువారీ కొనుగోళ్లు, అమ్మకాల వివరాలను స్టాక్ రిజిస్టర్లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు.26 కిలోల బియ్యం బస్తా పేరుతో 24 లేదా 25 కిలోల బియ్యం విక్రయించినట్లయితే మోసపూరిత కొలతల చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నవంబర్ 4, 2026 నాటికి జిల్లా వ్యాప్తంగా మొత్తం 50 బియ్యం దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి, నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి 9 కేసులు నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, అక్రమ నిల్వలు, ధరల ట్యాంపరింగ్, తూకాల్లో తేడాలు,రికార్డుల నిర్వహణలో లోపాలు గుర్తిస్తే నిత్యావసర సరుకుల చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

రెవెన్యూ అధికారులపై ఆగ్రహం

ప్రజాపక్షం/ముత్తారం : ప్రజావాణి దరఖాస్తులను ముత్తారం మండల రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఓడేడు గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవితా కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ తీవ్ర ఆరోపణలు చేశారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ గ్రామంలోని ప్రభుత్వ భూముల సమస్యలపై ఎన్నిసార్లు వినతులు ఇచ్చినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఓడేడు నుండి కాల్వపల్లికి వెళ్లే ప్రధాన రహదారి, అలాగే గ్రామంలోని స్మశాన వాటిక భూములు కబ్జాకు గురవుతున్నా సర్వే నిర్వహించి సరిహద్దులు ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ శివారులోని సర్వే నెంబర్ 402 లో గల 61 ఎకరాల సీలింగ్ భూమి గతంలో నిషేధిత జాబితాలో ఉండేదని, అయితే ప్రస్తుత కలెక్టర్ అందులోని 30 ఎకరాలను నిషేధిత జాబితా నుండి ఏ విధంగా తొలగించారో సమాధానం చెప్పాలని సర్పంచ్ డిమాండ్ చేశారు.ఆ భూమిని పూర్తిగా నిషేధిత జాబితాలోనే ఉంచి, గ్రామంలోని మహిళా సంఘాల వివో భవనం, అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణాలకు కేటాయించాలని కోరారు. ఒక మహిళా సర్పంచ్ వినతులకే దిక్కు లేకుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించిన ఆమె,ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి భూఆక్రమణలపై విచారణ జరపాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు : కలెక్టర్

ప్రజాపక్షం/పెద్దపల్లి : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి రోడ్డు భద్రతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని జంక్షన్ల వద్ద ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని,రోడ్లపై పశువులను వదిలే వారిపై రూ.10 వేల జరిమానా విధించి, పశువులను గోశాలలకు తరలించాలని,ట్రాఫిక్ నియంత్రణకు రోడ్డు విస్తరణ, డివైడర్ల పరిశీలన, యూటర్న్‌ల సమీక్ష చేపట్టాలని,రామగుండంలో అవసరమైన చోట్ల సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వాలని, ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు, పట్టణంలో రోడ్డు స్ట్రిప్స్, రేడియం స్టిక్కరింగ్ ఏర్పాటు చేయాలని, లారీలు, ట్రాక్టర్లు, కార్లకు తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు ఉండేలా చూడాలని, హెల్మెట్, సీట్ బెల్ట్, త్రిబుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్,మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్‌పై విస్తృత అవగాహన కల్పించాలని, హిట్ అండ్ రన్ కేసుల పరిహార ప్రతిపాదనలు త్వరగా పంపాలని పోలీసులకు సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో డీసీపీ రామ్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఈఈ భావ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'ఫార్మనోవా – అనాటమీ 3డి ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్'

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : మదర్ థెరిసా కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల సెమినార్ హాల్‌లో "ఫార్మనోవా – అనాటమీ 3డి ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ఫార్మాస్యూటికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు మానవ శరీర నిర్మాణానికి సంబంధించిన వివిధ అవయవాలపై రూపొందించిన వినూత్నమైన 3డి నమూనాలను ప్రదర్శించారు. గుండె, మెదడు, ఊపిరితిత్తులు, జీర్ణవ్యవస్థ, అస్థిపంజర వ్యవస్థ తదితర మానవ శరీర భాగాల నమూనాలను విద్యార్థులు సృజనాత్మకంగా రూపొందించి వాటి పనితీరును వివరించారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ నవత, కళాశాల ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాస్, పవన్, హెచ్ఓడీలు, అధ్యాపకులు విద్యార్థుల ప్రాజెక్టులను సందర్శించి వారి ప్రతిభను, సృజనాత్మకతను అభినందించారు. ఇటువంటి ప్రదర్శనలు విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్, పరిశోధనా దృక్పథం, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయని వారు తెలిపారు.విద్యార్థులు తమలోని సృజనాత్మకతను వెలికితీస్తూ, పుస్తక జ్ఞానాన్ని ఆచరణాత్మకంగా ప్రదర్శించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

పేదల వైద్యానికి ప్రభుత్వం అండ

ప్రజాపక్షం/పెగడపల్లి : పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి తెలిపారు. మండలంలోని బతికపల్లి అనుబంధ గ్రామమైన కొండయ్యపల్లికి చెందిన క్యాస మల్లయ్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.మెరుగైన వైద్యం కోసం బాధిత కుటుంబ సభ్యులు స్థానిక కాంగ్రెస్ నాయకులను సంప్రదించగా, వారు ఈ విషయాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి తక్షణ వైద్య సహాయం కింద రూ.2.50 లక్షల విలువైన ఎల్ఓసీని మంజూరు చేశారు. ఈ మేరకు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసీని కడారి తిరుపతి అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ పేదలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం పొందేందుకు అవసరమైన సహాయాన్ని ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయ్ భాస్కర్, కిషన్, శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఓరుగల శ్రీనివాస్,నంధి మల్లారెడ్డి,ఎలగొండ కృష్ణహరి, వెంకట రమణ, క్యాస మల్లయ్య,సాగర్,తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



ప్రజాపక్షం/రాయికల్ : రాయికల్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహం మరియు రక్తపోటు (బీపీ) పరీక్షల శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 45 మందికి ఉచితంగా మధుమేహం, బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్, కౌన్సిలర్ రాకేష్ నాయక్, కొత్తపెల్లి రంజిత్, సామల సత్య నారాయణ, సంకోజి అశోక్, తదితరులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయానికి రూ.26,740 ఆదాయం



ప్రజాపక్షం/మెట్‌పల్లి: మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలోని శ్రీ ఎల్లమ్మ దేవాలయానికి మంగళవారం రూ.26,740 ఆదాయం సమకూరింది. వివిధ సేవా టికెట్ల ద్వారా రూ.21,850, హుండీ లెక్కింపులో రూ.4,890 వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు, కూకట్ల రాజేందర్, గుంటుక శివకేశవ్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అన్నిరెడ్డి రాజేందర్ రెడ్డి, ధర్మకర్త బావు శంకర్ గౌడ్, మేత నర్సవ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి బోనాలు, మొక్కులు సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి సంగెం సురేందర్ తెలిపారు.

హాస్టళ్లలో సెంట్రల్ పర్చేజింగ్ విధానం రద్దు చేయాలి



ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో అమలవుతున్న సెంట్రల్ పర్చేజింగ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఎఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా కార్యదర్శి మహమ్మద్ అక్రమ్ మాలిక్, జిల్లా అధ్యక్షులు మంద రాకేష్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ సెంట్రల్ పర్చేజింగ్ ద్వారా సరఫరా అవుతున్న బియ్యం, పప్పులు, నూనె తదితర నిత్యావసర సరుకులు నాణ్యతగా లేకపోవడంతో పాటు, సరుకులు సకాలంలో హాస్టళ్లకు చేరడం లేదని తెలిపారు. దీనివల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు, మెంబర్స్ చెట్టి మనోహర్, బోధనపు రిత్విక్, తదితరులు పాల్గొన్నారు.

కాటమయ్య రక్షణ కిట్లు అందజేసిన ఎమ్మెల్యే

ప్రజాపక్షం/రాయికల్ : రాయికల్ మండల అల్లిపూర్ గ్రామంలో రైతు వేదిక వద్ద అల్లిపూర్, సింగరావు పెట్, కిష్టంపేట, శ్రీరామ్‌నగర్ గ్రామాలకు చెందిన గీతా కార్మికులకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో 100శాతం సబ్సిడీతో కాటమయ్య రక్షణ కిట్లను మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీతా కార్మికుల పాలిట కాటమయ్య రక్షణ కిట్లు శ్రీరామ రక్ష అని అన్నారు. అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు సరికాదని, విమర్శలకు అభివృద్ధితోనే సమాధానం చెబుతామని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వంలో భాగంగా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పలువురు మేధావులతో కలిసి పరిశోధనలు చేసి రూపొందించినవే కాటమయ్య రక్షణ కిట్లని అన్నారు. గౌడ కుల సంఘాల అభివృద్ధికి, గీత కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని



కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెళ్ళి గంగారెడ్డి, ఎఎంసీ చైర్మన్ రవీందర్ రావు, సర్పంచులు గౌతమి వెంకటేష్, ఆకుల అంజయ్య గౌడ్, శ్రీరామ్, జయ కృష్ణ మూర్తి, పాక్స్ చైర్మన్‌లు తంగెళ్ల రమేష్, శ్రీనివాస్ గౌడ్, ఏనుగు మల్లారెడ్డి, శేఖర్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ అధికారులు సీనియర్ నాయకులు కోల శ్రీనివాస్, మహేందర్, తలారి రాజేష్, జిల్లా ఎస్టీ సెల్ సురేందర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ముఖీద్ స్పందన తిరుపతి గౌడ్, రవి గౌడ్, గౌడ సంఘం సభ్యులు, గ్రామ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి బెంచీలు వితరణ

ప్రజాపక్షం/గొల్లపల్లి : ఓదార్చే మాటల కన్నా సహాయం చేసే చేతులే మిన్న అని మండల కేంద్రానికి చెందిన యువ నాయకుడు, న్యాయవాది, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిర్ర దిలీప్ మరోసారి నిరూపించారు.ఆసుపత్రికి వచ్చే వృద్ధులు,దివ్యాంగులు, సాధారణ ప్రజల సౌకర్యార్థం కొరకు మంగళవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆయన తన సొంత నిధులతో పార్కు చైర్లను (బెంచీలను) ఏర్పాటు చేశారు. ఈ బెంచీలను గ్రామ సర్పంచ్ నల్ల నీరజసతీష్ రెడ్డి చేతుల మీదుగా ఆసుపత్రి సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోగుల అవసరాలను గుర్తించి బెంచీలు అందించడం అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరికొందరికి స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రజా సేవలో ముందుంటూ ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన



చిర్ర దిలీప్‌ను గ్రామస్తులు, మండల నాయకులు, ప్రభుత్వ ఆసుపత్రి యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపల్లి గంగన్న, వార్డు సభ్యుడు చెవులమద్ది మల్లేశం, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జేరిపోతుల నరేష్, ఉపాధ్యక్షుడు జంగిలి శ్రీనివాస్, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, స్టాఫ్ నర్సులు జ్యోతి, రాణి, గంగాభవాని, ఫార్మసిస్ట్ లత, జూనియర్ అసిస్టెంట్ రమేష్, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు .

సీతారామచంద్రస్వామి దేవాలయ చైర్మన్‌గా గుండా సురేష్

ప్రజా పక్షం/బీరుపూర్ : జగిత్యాల జిల్లా బీరుపూర్ మండలంలోని కొల్వాయి గ్రామంలోని ప్రముఖ దేవస్థానం శ్రీ సితారామచంద్ర స్వామి దేవాలయాల అభివృద్ధి, నిర్వహణ కార్యక్రమాలను సమర్థవంతంగా కొనసాగించేందుకు నూతన దేవాలయ కమిటీని గ్రామ పంచాయతీ సర్పంచ్ రంగు లక్ష్మణ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు, గ్రామ నాయకుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీచైర్మన్‌గా గుండ సురేష్ వైస్ చైర్మన్ శ్రీరాముల మురళి ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు సర్పంచ్ రంగు లక్ష్మణ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేవాలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో నూతన కమిటీ సమిష్టిగా కృషి చేసి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తమపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామ ప్రజల సహకారంతో దేవాలయాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలక వర్గం, గ్రామ పెద్దలు మరియు వివిధ కులపెద్దలు నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించాలంటూ ఆశాల వినతి

ప్రజాపక్షం/ధర్మపురి : తమ సమస్యలు పరిష్కరించాలంటూ డిమాండ్ చేస్తూ, ఆశా వర్కర్లు మంగళవారం ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి అడ్లూరి వ్యక్తిగత సిబ్బందికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశావర్కర్లకు ప్రతినెల ప్రభుత్వం 18 వేల జీతం అందించాలని, అదేవిధంగా రూ.50 లక్షల ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని, 50వేల మట్టి ఖర్చులు అందించాలని డిమాండ్ చేశారు. ఐదు లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ తో పాటు సగం పెన్షన్ అందించాలని, ప్రతి ఆదివారం పండుగలకు సెలవులు ఇవ్వాలని పేర్కొన్నారు. సంవత్సరంలో 20 రోజులు క్యాజువల్ లీవ్స్ వర్తింపజేయాలని ఏఎన్ఎం, జిఎన్ఎమ్ ట్రైనింగ్ చేసిన వారికి ప్రమోషన్స్ కల్పించాలని రెండు పిఆర్సి లతో 30 వేల కనీస వేతనం అందిస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించి రెండు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మామిడిపెల్లి జ్యోతి, సులోచన, విజయ, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు

ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంటా

ప్రజాపక్షం/మల్లాపూర్ : నియోజవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో పలు గ్రామాల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన మండల వ్యాప్తంగా 40 మంది లబ్ధిదారులకు గాను 8,50,000 చెక్కులను నేరుగా అందజేసి మాట్లాడారు. అనంతరం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జన్మదిన వేడుకల్లో కార్యకర్తలతో కలిసి పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, పిఏసి చైర్మన్లు మోహన్ రెడ్డి అంజిరెడ్డి, నాయకులు మల్లయ్య, శరత్ గౌడ్ లింగస్వామి, సర్సారెడ్డి బై రవికుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ విద్యార్థినులు ప్రతిభ చాటారు. మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్)అండర్19 బాలికల వాలీబాల్ పోటీల్లో పాఠశాలకు చెందిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థినులు గమ్య, హరిణి అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చారు.ఈ పోటీలకు విద్యార్థినులకు పీడీ అజీమ్ కోచ్‌గా వ్యవహరించి శిక్షణ అందించారు.క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్ డి.సరితాదేవి, వైస్ ప్రిన్సిపాల్ కె. నాగేష్, పీడీలు అజీమ్, వినీత్‌తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ పాఠశాలకు పేరు తీసుకురావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో మరిన్ని క్రీడా విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

అధికారులు ప్రజలకు బాసటగా నిలవాలి : ఎమ్మెల్యే సంజయ్



ప్రజాపక్షం/మల్లాపూర్ : వాతావరణ మార్పులతో వర్షాలు పడక భూగర్భ జలాలు అడుగంటి రైతులకు సాగునీరుకు, ప్రజలకు తాగునీరుకు ఇబ్బందులు ఏర్పడే పరిస్థితులు తలెత్తుతున్నాయని కష్టకాలంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ బాసటగా నిలవాలని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో మండల వ్యాప్తంగా ఉన్న శాఖలపై సమీక్షించి గ్రామాలలో నెలకొన్న సమస్యలపై సర్పంచులను అడిగి తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి అధికారులు వెనువెంటనే పరిష్కారం చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నరేష్, ఎంపీడీవో శ్రీకాంత్ ఎమ్మార్వో రామచందర్, ఇంచార్జ్ ఎంఈఓ దామోదర్, ఆయా గ్రామాల సర్పంచులు, మండల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

25 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ



ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 25 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.5 లక్షల75 వేల రూపాయల విలువైన చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో వైద్య చికిత్సలు చేయించుకుంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ నిధులు ఎంతో అండగా నిలుస్తాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బద్దం గోపు, విండో చైర్మన్ జిల్లాల పవన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరి సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ సోముల లక్ష్మిరెడ్డి, దొంతుల తుకారాం, సంఘం సాగర్, ఏలేటి చిన్నారెడ్డి, రేబ్బటి రాజేందర్, జింక శ్రీనివాస్, నేమూరి నరేష్, దోమకొండ చిన్న రాజన్న, సుంకేం రాజశేఖర్, పడాల రాజేందర్, రెబ్బసి సాగర్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం మంగళవారం మండల పరిధిలోని సర్పంచ్,గ్రామపంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,తహసిల్దార్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎల్‌నినో ప్రభావం, తీవ్రమైన ఎండలు లేదా కరవు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, మండల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

జాతీయ వేదికపై సత్తా చాటిన ఐపిఎస్ విద్యార్థి



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : ఢిల్లీలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి థాంగ్ టా పోటీల్లో ఇండియన్ పబ్లిక్ స్కూల్ (ఐపిఎస్) విద్యార్థి ప్రతిభ చాటాడు. 17 సంవత్సరాల బాలుర విభాగంలో పదో తరగతి చదువుతున్న టి. మనోజ్ కార్తి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రశంసాపత్రం అందుకున్నాడు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ విద్యార్థికి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనడం పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల వంటి లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మనోజ్ కార్తి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, రజిత, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, సతీష్, పాల్గొన్నారు.

నిరుపేదల బతుకుల్లో వెలుగుల పండుగ

34 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు,మందులు,అద్దాల పంపిణీ

ప్రజాపక్షం/గొల్లపల్లి : గ్రామీణ ప్రాంత నిరుపేదల జీవితాల్లో పేరుకుపోయిన అంధకారాన్ని పారద్రోలి,వారి కళ్లలో కొత్త కాంతులు నింపేందుకు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని శంకర్రావు పేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి (భాస్కర్ మాడెకర్,లయన్ చిదుర సురేష్ సహకారం) సౌజన్యంతో ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

34 మందికి శస్త్రచికిత్సలు : శిబిరంలో రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు అత్యాధునిక పరికరాలతో కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి శుక్లాలతో (క్యాటరాక్ట్) బాధపడుతున్న 34 మందిని శస్త్రచికిత్సల కోసం ఎంపిక చేశారు. శిబిరానికి వచ్చిన రోగులు, వారి సహాయకులకు ఎడుమల భోజేందర్ రెడ్డి తన సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బాల భక్తుల కిషన్,తిరుపతి రెడ్డి,స్థానిక నాయకులు అవారి చందు, గంగరాజు, లయన్స్ క్లబ్ కోశాధికారి సట్ట సురేష్, పాస్ట్ సెక్రటరీ సాయిని నరహరి,వెంకట స్వామి,ఆసుపత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్, గ్రామ పాలకవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 13న జాబ్ మేళా..

జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్



ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్ : జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు పిఎన్ బి మెట్ లైఫ్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 13వ తేదీ శుక్రవారం రోజున జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం,తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సమన్వయంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిఎన్బి మెట్ లైఫ్ సంస్థలో మొత్తం 700 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఇందులో లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ 150, చీఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ 100,డిస్ట్రిబ్యూషన్ మేనేజర్ 150,లైఫ్ పోర్టు పోలియోఈ ఉద్యోగాలకు అర్హులని,ఎంపికైన అభ్యర్థులకు సంవత్సరానికి రూ. 1.5 లక్షల నుండి రూ. 3.6 లక్షల వరకు వేతనంతో పాటు ఇన్సెంటివ్‌లు అందజేయనున్నట్లు,పెద్దపల్లి, రామగుండం, గోదావరిఖని, మంథని, మంచిర్యాల, కరీంనగర్ ప్రాంతాలలో విధులు నిర్వహించాల్సి ఉంటుందని ,ఆసక్తి ఉన్నవారు నవంబర్ 13న ఉదయం 10:00 గంటలకు తమ అప్‌డేటెడ్ బయోడేటా/రెజ్యూమే విద్యార్హతల సర్టిఫికేట్స్ జిరాక్స్ కాపీలు,ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో పాటు అనుభవం ఉంటే ఎక్స్‌పీరియన్స్ లెటర్‌తో పెద్దపల్లి టాస్క్ రీజినల్ సెంటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) లో తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121 262441, 9182117078 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రామగుండంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే

ప్రజలు సహకరించాలి గుర్రం శ్రీనివాస్ గౌడ్



ప్రజాపక్షం/పెద్దపల్లి : జాతీయ గణాంక కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే లో భాగంగా రామగుండం పట్టణంలో సర్వే నిర్వహిస్తున్నట్లు గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీని కలిసి సర్వే కరపత్రాలను అందజేసి,సర్వే లక్ష్యాలు, ప్రాముఖ్యతను వివరించారు.ఎంపిక చేసిన కుటుంబాలను మూడు నెలల పాటు ప్రతి నెలా సందర్శించి,మొబైల్ ట్యాబ్ ద్వారా వివరాలు సేకరిస్తామని తెలిపారు.సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని,గణాంకాల రూపకల్పనకు మాత్రమే వినియోగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నేలకంటి రాము,వార్డు అధికారి సాయి కృష్ణ,మెప్మా సిబ్బంది ఆర్పీలు ఆవు నూరి స్వరూప మరియు సూర్య కుమారి, మున్సిపల్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానా అభివృద్ధి పనుల్లో నాణ్యతే ప్రధానం

అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ రాధాకృష్ణ,కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అబ్బయ్య గౌడ్



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో ఉన్న పల్లె దవాఖానాలో చేపడుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, స్థానిక కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్,సుల్తానాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బయ్య గౌడ్ గురువారం కలిసి పరిశీలించారు.పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ప్రత్యేక చొరవతో పల్లె దవాఖానా అభివృద్ధి కోసం నిధులు మంజూరైన నేపథ్యంలో అక్కడ కొనసాగుతున్న పనుల పురోగతి, నిర్మాణ నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. నిర్దేశిత గడువులోనే పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు చొరవతో సుల్తానాబాద్ పట్టణంలో వైద్య మౌలిక వసతుల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు దోహదపడతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

50 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్సీ వెంటనే ప్రకటించాలి

టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పాక కుమారస్వామి



ప్రజాపక్షం/ఇల్లందకుంట : ఉపాధ్యాయులకు 50 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్సీని వెంటనే ప్రకటించాలని టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పాక కుమారస్వామి అన్నారు. ఉపాధ్యాయ రంగ సమస్యల సేకరణలో భాగంగా మంగళవారం ఇల్లందకుంట మండలంలోని అన్ని పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ లోకం ఎదుర్కొంటున్న సమస్యలు పెండింగ్ డిఏలు ఈహెచ్ఎస్ ఎంప్లాయి హెల్త్‌స్కీంలోని లోపాలు తొందరగా పరిష్కరించి ఉపాధ్యాయులు అందరికీ హాస్పిటల్స్‌లో నగదురహిత చికిత్సలు అందుబాటులోకి తేవాలని ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు అన్ని వెంటనే మంజూరు చేయాలని సిపిఎస్‌ని రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని, ఖాళీగా ఉన్న పీజీహెచ్ఎంలు అన్ని రకాల క్యాడర్లోని ప్రమోషన్లను త్వరంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. సామాజిక ఆర్థిక అసమానతలను పెంటే ఎన్ఈపి 2020ని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేయకుండా నిరోధించాలని టిపిటిఎఫ్ కోరుతున్నది. ఈ కార్యక్రమంలో మర్రి అవినాష్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కోడు గూటి తిరుపతి, జిల్లా కార్యదర్శి కొండపాక తిరుపతి, టిపిటిఎఫ్ జమ్మికుంట మండల అధ్యక్షులు సీనియర్ టిపిటిఎఫ్ కార్యకర్త రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఐలాండ్ నిర్మాణానికి వేగం..!

ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ఆదేశాలతో ఏర్పాట్లకు శ్రీకారం



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ పట్టణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహం, ఆధునిక ఐలాండ్ నిర్మాణ పనులకు వేగం పెరిగింది.ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు మంగళవారం మున్సిపల్ అధికారులు, అంబేద్కర్ సంఘం నాయకులు కలిసి మంచిర్యాలలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ ఐలాండ్‌ను సందర్శించి అక్కడి నమూనాను పరిశీలించారు. సుల్తానాబాద్‌లో రూ.50 లక్షల వ్యయంతో అంబేద్కర్ కాంస్య విగ్రహంతో పాటు ఆకర్షణీయమైన ఐలాండ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో, సోమవారం రాత్రి ప్రభుత్వ విప్ విజయ రమణారావు సంబంధిత అధికారులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ టి. రమేష్,సలహాదారు,మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య,7వ వార్డు కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్, మున్సిపల్ ఏఈ రాజ్‌కుమార్, మంచిర్యాల మున్సిపల్ ఏఈ, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు న్యాతరి ప్రభాకర్, న్యాతరి శ్యాంసుందర్, న్యాతరి శ్రీనివాస్, న్యాతరి రాములు,తదితరులు మంచిర్యాలలోని అంబేద్కర్ విగ్ర హం, ఐలాండ్ నమూనాను క్షుణ్ణంగా పరిశీలించి సుల్తానాబాద్‌లో అదే తరహా నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన అంశాలపై చర్చించారు.

కేంద్ర మంత్రి క్యాంప్ ఆఫీస్‌లో మేయర్ దంపతుల పెళ్లిరోజు



ప్రజాపక్షం/కరీంనగర్: నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ – స్వర్ణలత దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం కరీంనగర్ నగరంలోని కేంద్ర మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.. మేయర్ దంపతులను శాలువాతో సత్కరించి, పూల మొక్కను బహూకరించి హృదయపూర్వక వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్ – స్వర్ణలత దంపతులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు గౌరవ పూర్వకంగా శాలువా కప్పి, వారి ఆశీర్వాదం తీసుకున్నారు. మరో వైపు డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, పలువురు కార్పొరేటర్లు, బిజెపి నాయకులు, కార్యకర్తలు మేయర్ దంపతులకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఆపదలో అండగా నిలిచే కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు

ప్రజాపక్షం/సుల్తానాబాద్: ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించుకోవాలని సుల్తానాబాద్ మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ పిలుపునిచ్చారు.సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డుకు చెందిన బండారి రాజకుమార్ గత ఏడాది ఫిబ్రవరిలో అనారోగ్యంతో మృతి చెందారు.జీవించి ఉన్న సమయంలో సుల్తానాబాద్ భారతీయ స్టేట్ బ్యాంకులోని తన పొదుపు ఖాతాకు అనుసంధానంగా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకంలో నమోదు చేసుకోవడంతో, ఆ పథకం ద్వారా లభించిన రూ.2 లక్షల బీమా పరిహారాన్ని మంగళవారం బ్యాంకు అధికారులతో కలిసి కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు. బీమా పరిహారం అందుకోవడంతో మృతుడి కుటుంబ సభ్యులు కేంద్ర ప్రభుత్వానికి,బ్యాంకు అధికారులకు, కౌన్సిలర్ కందునూరి సమత కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం మంగళవారం మండల పరిధిలోని సర్పంచ్,గ్రామపంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,తహసిల్దార్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎల్‌నినో ప్రభావం, తీవ్రమైన ఎండలు లేదా కరవు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, మండల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

జాతీయ వేదికపై సత్తా చాటిన ఐపిఎస్ విద్యార్థి



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : ఢిల్లీలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి థాంగ్ టా పోటీల్లో ఇండియన్ పబ్లిక్ స్కూల్ (ఐపిఎస్) విద్యార్థి ప్రతిభ చాటాడు. 17 సంవత్సరాల బాలుర విభాగంలో పదో తరగతి చదువుతున్న టి. మనోజ్ కార్తి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రశంసాపత్రం అందుకున్నాడు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ విద్యార్థికి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనడం పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల వంటి లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మనోజ్ కార్తి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, రజిత, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, సతీష్, పాల్గొన్నారు.

నిరుపేదల బతుకుల్లో వెలుగుల పండుగ

34 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు,మందులు,అద్దాల పంపిణీ

ప్రజాపక్షం/గొల్లపల్లి : గ్రామీణ ప్రాంత నిరుపేదల జీవితాల్లో పేరుకుపోయిన అంధకారాన్ని పారద్రోలి,వారి కళ్లలో కొత్త కాంతులు నింపేందుకు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని శంకర్రావు పేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి (భాస్కర్ మాడెకర్,లయన్ చిదుర సురేష్ సహకారం) సౌజన్యంతో ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

34 మందికి శస్త్రచికిత్సలు : శిబిరంలో రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు అత్యాధునిక పరికరాలతో కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి శుక్లాలతో (క్యాటరాక్ట్) బాధపడుతున్న 34 మందిని శస్త్రచికిత్సల కోసం ఎంపిక చేశారు. శిబిరానికి వచ్చిన రోగులు, వారి సహాయకులకు ఎడుమల భోజేందర్ రెడ్డి తన సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బాల భక్తుల కిషన్,తిరుపతి రెడ్డి,స్థానిక నాయకులు అవారి చందు, గంగరాజు, లయన్స్ క్లబ్ కోశాధికారి సట్ట సురేష్, పాస్ట్ సెక్రటరీ సాయిని నరహరి,వెంకట స్వామి,ఆసుపత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్, గ్రామ పాలకవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 13న జాబ్ మేళా..

జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్



ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్ : జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు పిఎన్ బి మెట్ లైఫ్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 13వ తేదీ శుక్రవారం రోజున జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం,తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సమన్వయంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిఎన్బి మెట్ లైఫ్ సంస్థలో మొత్తం 700 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఇందులో లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ 150, చీఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ 100,డిస్ట్రిబ్యూషన్ మేనేజర్ 150,లైఫ్ పోర్టు పోలియోఈ ఉద్యోగాలకు అర్హులని,ఎంపికైన అభ్యర్థులకు సంవత్సరానికి రూ. 1.5 లక్షల నుండి రూ. 3.6 లక్షల వరకు వేతనంతో పాటు ఇన్సెంటివ్‌లు అందజేయనున్నట్లు,పెద్దపల్లి, రామగుండం, గోదావరిఖని, మంథని, మంచిర్యాల, కరీంనగర్ ప్రాంతాలలో విధులు నిర్వహించాల్సి ఉంటుందని ,ఆసక్తి ఉన్నవారు నవంబర్ 13న ఉదయం 10:00 గంటలకు తమ అప్‌డేటెడ్ బయోడేటా/రెజ్యూమే విద్యార్హతల సర్టిఫికేట్స్ జిరాక్స్ కాపీలు,ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో పాటు అనుభవం ఉంటే ఎక్స్‌పీరియన్స్ లెటర్‌తో పెద్దపల్లి టాస్క్ రీజినల్ సెంటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) లో తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121 262441, 9182117078 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రామగుండంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే

ప్రజలు సహకరించాలి గుర్రం శ్రీనివాస్ గౌడ్



ప్రజాపక్షం/పెద్దపల్లి : జాతీయ గణాంక కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే లో భాగంగా రామగుండం పట్టణంలో సర్వే నిర్వహిస్తున్నట్లు గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కమిషనర్ అరుణ శ్రీని కలిసి సర్వే కరపత్రాలను అందజేసి,సర్వే లక్ష్యాలు, ప్రాముఖ్యతను వివరించారు.ఎంపిక చేసిన కుటుంబాలను మూడు నెలల పాటు ప్రతి నెలా సందర్శించి,మొబైల్ ట్యాబ్ ద్వారా వివరాలు సేకరిస్తామని తెలిపారు.సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని,గణాంకాల రూపకల్పనకు మాత్రమే వినియోగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నేలకంటి రాము,వార్డు అధికారి సాయి కృష్ణ,మెప్మా సిబ్బంది ఆర్పీలు ఆవు నూరి స్వరూప మరియు సూర్య కుమారి, మున్సిపల్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖాన అభివృద్ధి పనుల్లో నాణ్యతే ప్రధానం

అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ రాధాకృష్ణ,కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అబ్బయ్య గౌడ్



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో ఉన్న పల్లె దవాఖానాలో చేపడుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు రాధాకృష్ణ, స్థానిక కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్,సుల్తానాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బయ్య గౌడ్ గురువారం కలిసి పరిశీలించారు.పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ప్రత్యేక చొరవతో పల్లె దవాఖానా అభివృద్ధి కోసం నిధులు మంజూరైన నేపథ్యంలో అక్కడ కొనసాగుతున్న పనుల పురోగతి, నిర్మాణ నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. నిర్దేశిత గడువులోనే పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు చొరవతో సుల్తానాబాద్ పట్టణంలో వైద్య మౌలిక వసతుల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు దోహదపడతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

50 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్సీ వెంటనే ప్రకటించాలి

టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పాక కుమారస్వామి



ప్రజాపక్షం/ఇల్లందకుంట : ఉపాధ్యాయులకు 50 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్సీని వెంటనే ప్రకటించాలని టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పాక కుమారస్వామి అన్నారు. ఉపాధ్యాయ రంగ సమస్యల సేకరణలో భాగంగా మంగళవారం ఇల్లందకుంట మండలంలోని అన్ని పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ లోకం ఎదుర్కొంటున్న సమస్యలు పెండింగ్ డిఏలు ఈహెచ్ఎస్ ఎంప్లాయి హెల్త్‌స్కీంలోని లోపాలు తొందరగా పరిష్కరించి ఉపాధ్యాయులు అందరికీ హాస్పిటల్స్‌లో నగదురహిత చికిత్సలు అందుబాటులోకి తేవాలని ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు అన్ని వెంటనే మంజూరు చేయాలని సిపిఎస్‌ని రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని, ఖాళీగా ఉన్న పీజీహెచ్ఎంలు అన్ని రకాల క్యాడర్లోని ప్రమోషన్లను త్వరంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. సామాజిక ఆర్థిక అసమానతలను పెంటే ఎన్ఈపి 2020ని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేయకుండా నిరోధించాలని టిపిటిఎఫ్ కోరుతున్నది. ఈ కార్యక్రమంలో మర్రి అవినాష్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కోడు గూటి తిరుపతి, జిల్లా కార్యదర్శి కొండపాక తిరుపతి, టిపిటిఎఫ్ జమ్మికుంట మండల అధ్యక్షులు సీనియర్ టిపిటిఎఫ్ కార్యకర్త రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఐలాండ్ నిర్మాణానికి వేగం..!

ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ఆదేశాలతో ఏర్పాట్లకు శ్రీకారం



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ పట్టణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహం, ఆధునిక ఐలాండ్ నిర్మాణ పనులకు వేగం పెరిగింది.ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు మంగళవారం మున్సిపల్ అధికారులు, అంబేద్కర్ సంఘం నాయకులు కలిసి మంచిర్యాలలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ ఐలాండ్‌ను సందర్శించి అక్కడి నమూనాను పరిశీలించారు. సుల్తానాబాద్‌లో రూ.50 లక్షల వ్యయంతో అంబేద్కర్ కాంస్య విగ్రహంతో పాటు ఆకర్షణీయమైన ఐలాండ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో, సోమవారం రాత్రి ప్రభుత్వ విప్ విజయ రమణారావు సంబంధిత అధికారులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ టి. రమేష్,సలహాదారు,మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య,7వ వార్డు కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్, మున్సిపల్ ఏఈ రాజ్‌కుమార్, మంచిర్యాల మున్సిపల్ ఏఈ, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు న్యాతరి ప్రభాకర్, న్యాతరి శ్యాంసుందర్, న్యాతరి శ్రీనివాస్, న్యాతరి రాములు,తదితరులు మంచిర్యాలలోని అంబేద్కర్ విగ్ర హం, ఐలాండ్ నమూనాను క్షుణ్ణంగా పరిశీలించి సుల్తానాబాద్‌లో అదే తరహా నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన అంశాలపై చర్చించారు.

కేంద్ర మంత్రి క్యాంప్ ఆఫీస్‌లో మేయర్ దంపతుల పెళ్లిరోజు



ప్రజాపక్షం/కరీంనగర్: నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ – స్వర్ణలత దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం కరీంనగర్ నగరంలోని కేంద్ర మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.. మేయర్ దంపతులను శాలువాతో సత్కరించి, పూల మొక్కను బహూకరించి హృదయపూర్వక వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్ – స్వర్ణలత దంపతులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు గౌరవ పూర్వకంగా శాలువా కప్పి, వారి ఆశీర్వాదం తీసుకున్నారు. మరో వైపు డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, పలువురు కార్పొరేటర్లు, బిజెపి నాయకులు, కార్యకర్తలు మేయర్ దంపతులకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఆపదలో అండగా నిలిచే కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు

ప్రజాపక్షం/సుల్తానాబాద్: ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించుకోవాలని సుల్తానాబాద్ మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ పిలుపునిచ్చారు.సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డుకు చెందిన బండారి రాజకుమార్ గత ఏడాది ఫిబ్రవరిలో అనారోగ్యంతో మృతి చెందారు.జీవించి ఉన్న సమయంలో సుల్తానాబాద్ భారతీయ స్టేట్ బ్యాంకులోని తన పొదుపు ఖాతాకు అనుసంధానంగా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకంలో నమోదు చేసుకోవడంతో, ఆ పథకం ద్వారా లభించిన రూ.2 లక్షల బీమా పరిహారాన్ని మంగళవారం బ్యాంకు అధికారులతో కలిసి కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు. బీమా పరిహారం అందుకోవడంతో మృతుడి కుటుంబ సభ్యులు కేంద్ర ప్రభుత్వానికి,బ్యాంకు అధికారులకు, కౌన్సిలర్ కందునూరి సమత కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి



ప్రజాపక్షం/కాగజ్‌నగర్‌ః పట్టణాన్ని స్వచ్ఛంగా, అందంగా తీర్చిదిద్దడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కొత్తపల్లి అనిత శ్రీనివాస్ పేర్కొన్నారు. దీపావళి పండుగ సందర్భంగా కాగజ్‌నగర్ పట్టణంలోని 29వ వార్డులో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సన్మానించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపల్లి అనిత శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజ ఆరోగ్య పరిరక్షణతో పాటు పట్టణ పరిశుభ్రత కోసం పారిశుద్ధ్య సిబ్బంది అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఎండ, వాన లెక్కచేయకుండా ప్రతిరోజూ శ్రమిస్తూ ప్రజల ఆరోగ్యానికి కృషి చేస్తున్న కార్మికుల సేవలు అభినందనీయమన్నారు. కార్మికుల ముఖాల్లో ఆనందం నింపడమే నిజమైన పండుగని, వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/కాసిపేటఃగ్రామీణ ప్రాంత యువత ఉపాధి కోసం అందిస్తున్న ఉచిత శిక్షణ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పిడిడిఆర్‌డిఒ ఆదేశాల మేరకు శిక్షణ పోస్టర్లను ఆవిష్కరించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన 18 నుంచి 35 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులకు మంచిర్యాలలోని సిసిసి ఆర్‌ఎస్‌ఇటిఐ సంస్థ ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంపిడిఒ, ఎంపిఒ సత్యనారాయణ సింగ్, ఎపిఎం షేక్ సఫ్దర్ అలీ, రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీ నారాయణ, పంచాయతీ కార్యదర్శులు, ఈజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌ఎంపి-పిఎంపి మండల అధ్యక్షుడిగా కొప్పుల లక్ష్మణ్

ప్రజాపక్షం/దండేపల్లిఃదండేపల్లి మండల ఆర్‌ఎంపిపిఎంపి సంఘం అధ్యక్షుడిగా కొప్పుల లక్ష్మణ్ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా సందినేని శ్రీనివాస్, కోశాధికారిగా రాము చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ ఆర్‌ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బొద్దుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చుంచు శంకర్ వర్మ, ముఖ్య సలహాదారు ధనుంజయ, జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్ రావు, జిల్లా సహాయ కార్యదర్శి ఓరగంటి సత్యనారాయణ సమక్షంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల లక్ష్మణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి, సభ్యుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

పసుపు రైతులకు ఆధునిక యంత్రాల పంపిణీ



ప్రజాపక్షం/ఆర్మూర్ ఃమున్సిపల్ కేంద్రంలోని మామిడిపల్లిలో జాతీయ పసుపు బోర్డు ఆధ్వర్యంలో మంగళవారం పసుపు రైతులకు బాయిలర్, పాలిషర్ యంత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ పసుపు రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన యంత్రాలను అందుబాటులోకి తీసుకరావటమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. బాయిలర్, పాలిషర్ యంత్రాలతో పసుపు ఉడకబెట్టడం, పాలిషింగ్ ప్రక్రియలను సులభతరం చేయటంతో పాటు రైతుల సమయం, శ్రమ ఆదా అవుతాయన్నారు. ఆధునిక యంత్రాల వినియోగంతో పసుపు ఉత్పత్తి నాణ్యత పెరుగుతుందని, తద్వారా మార్కెట్‌లో మంచి ధర లభించి రైతులకు మెరుగైన ఆదాయం సమకూరుతుందన్నారు. పసుపు సాగులో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించేందుకు, పసుపు ఉత్పత్తి, ప్రాసెసింగ్ రంగాలను మరింత అభివృద్ధి చేసేందుకు జాతీయ పసుపు బోర్డు కృషి చేయాలని తెలిపారు. పసుపు రైతులు ఆధునిక యంత్రాలను సద్వినియోగం చేసుకుని నాణ్యమైన పసుపు ఉత్పత్తి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పల్లె గంగారెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో పసుపు బోర్డు సెక్రటరీ భవానిశ్రీ, డిప్యూటీ డైరెక్టర్ ప్రత్యూష్, సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ రాజమాణిక్యం, రాణి జవహర్, జాతీయ పసుపు బోర్డు కార్యాలయ అధికారులు, యంత్రాల లబ్ధిదారులు,పసుపు రైతులు పాల్గొన్నారు.

ఇందూరుకు స్టేడియం తీసుకురావడమే లక్ష్యం

ఖైసర్ అథ్లెటిక్స్ అకాడమీ క్రీడాపోటీల్లో ఎమ్మెల్యే ధన్‌పాల్



ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : ఇందూరులో స్టేడియం తీసుకురావడమే తన లక్ష్యమని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం ఖైసర్ అథ్లెటిక్స్ అకాడమి ఆధ్వర్యంలో నగరంలోని రాజారాం స్టేడియంలో అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్టేడియం కోసం ఇప్పటికే అనేక సార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు గుర్తుచేశారు. ఇందూరులో స్టేడియం నిర్మిస్తామన్న ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలని చెప్పారు. గత పది సంవత్సరాలుగా నిర్విరామంగా అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కేవలం క్రీడా పోటీలనే కాకుండా పోలీసు, ఆర్మీ ఉద్యోగాలకు శిక్షణను కూడా ఇవ్వడం గర్వించదగ్గ విషయమన్నారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో తర్ఫీదు తీసుకోవాలన్నారు. ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసం పుష్కలంగా లభిస్తుందన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే నగరానికి చెందిన హాకీ క్రీడాకారిణి ఎండల సౌందర్య, బాక్సర్లు నికత్ జరీన్, హుస్సాముద్దీన్, పర్వతారోహకురాలు పూర్ణా మలావత్‌కు క్రీడా కోట కింద ఉద్యోగాలు వచ్చాయని గుర్తుచేశారు. కార్యక్రమంలో కైసర్ అకాడమి ఫౌండర్ ఖైసర్, పిసిసి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, కరాటే రమేష్, కార్పొరేటర్లు ఎండి అన్వర్ అమర్‌సింగ్, మఠం పవన్, కో ఆప్షన్ మెంబర్ సురేందర్, ఎంపిజె అబ్దుల్ అజీజ్, అడ్వకేట్ జునేద్, యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

అనర్హుల పరం ఇందిరమ్మ ఇళ్లు

ప్రజాపక్షం / చెన్నూరుఃఇందిరమ్మ ఇళ్లను అర్హులైన నిరుపేదలకే మంజూరు చేయాలన్న మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాలు చెన్నూరు మున్సిపాలిటీలో పూర్తిగా నీరుగారిపోతున్నాయి. క్షేత్రస్థాయిలో నిజమైన నిరుపేదలను విస్మరించిన మున్సిపల్ అధికారులు, భారీగా అక్రమాలకు పాల్పడుతూ అనర్హులను లబ్ధిదారుల జాబితాలో చేర్చారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ పరిధిలోని 14వ వార్డుకు చెందిన మహిళకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా, 7వ వార్డు శ్రీనగర్ కాలనీలో ఇంటి నిర్మాణం పూర్తి చేశారు. నిర్మాణ బిల్లు ఖాతాలో జమ అయిన కొద్ది రోజులకే ఆ ఇంటికి అదనపు గదుల నిర్మాణం చేపట్టడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధికారులు ముడుపులకు కక్కుర్తిపడి అనర్హులకు పథకాన్ని వర్తింపజేస్తున్నారని, దీంతో ప్రభుత్వానికి తీవ్ర చెడ్డపేరు వస్తోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో మాజీ పట్టణాధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ ఇంట్లోనే రెండు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, అధికారులు నిబంధనలకు విరుద్ధంగా మరికొందరు కాంగ్రెస్ నేతలకు ఇళ్లు కేటాయించారని ఆరోపించారు. ఇప్పటికైనా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని, అనర్హులను జాబితా నుంచి తక్షణమే తొలగించి నిజమైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఆసుపత్రిలో రోగులకు అన్నదానం

ప్రజాపక్షం / బెల్లంపల్లిఃఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం గొప్ప మానవతా సేవ అని సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కాంపల్లి శంకర్ పేర్కొన్నారు. వెంగళ సాయి ఈశ్వర్ జన్మదినం సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం ట్రస్ట్ ఆధ్వర్యంలో సాయి భోజన్ పేరిట అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వెంగళ శ్రీనివాస్ కుటుంబ సభ్యుల సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, డయాలసిస్ రోగులు, అన్నార్తులకు భోజనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంపల్లి శంకర్, రాజేశ్వరి మాట్లాడుతూ అన్నదానంతో ఆకలితో ఉన్నవారిని తృప్తిపరచడమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మానవ సేవే మాధవ సేవ అనే ఆశయంతో ట్రస్ట్ నిరంతరం సమాజ హిత కార్యక్రమాలు నిర్వహిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్, సేవకులు పోతురాజుల తిరుపతి, వెంగళ శ్రీనివాస్, వెంగళ సత్యనారాయణ, ఆరెల్లి కుమార్, కత్తులు నవీన్ పాల్గొన్నారు.



భూగర్భజలాల పెంపునకు ఇంకుడు గుంతలు



ప్రజాపక్షం/బాల్కొండ ఃమండలంలోని శ్రీరాంపూర్ గ్రామంలో జలసిరి పథకంలో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు మంగళవారం సర్పంచ్ పద్మ, ఎర్రన్న భూమిపూజ చేసి మాట్లాడారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భజలాలను పెంపొందించటమే ఇంకుడు గుంతల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. వర్షపు నీటిని వృధాగా పోనివ్వకుండా భూమిలోకి ఇంకేలా చేయటంతో భూగర్భ జల మట్టాలు పెరుగుతాయని, భవిష్యత్తులో సాగునీటి సమస్యలను కొంతవరకు తగ్గించుకోవచ్చన్నారు. ప్రతిఒక్కరూ నీటి సంరక్షణకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి రవి, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్, కారోబార్ రాజు ప్రజలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి వెయిట్‌లిఫ్టింగ్‌లో రాణించిన అభిషేక్



ప్రజాపక్షం / జన్నారంఃజాతీయస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాల విద్యార్థి కొట్టే అభిషేక్ ఏడో స్థానం సాధించడం కళాశాలకు గర్వకారణమని కళాశాల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ పేర్కొన్నారు. జన్నారంలోని రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న అభిషేక్ జాతీయస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. ఈ సందర్భంగా చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు. అభిషేక్‌ను ఆదర్శంగా తీసుకొని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థి అభిషేక్‌ను చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్, కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

కల్యాణలక్ష్మి మంజూరులో అధికారుల జాప్యం

ప్రజాపక్షం/వాంకిడిఃకల్యాణలక్ష్మి దరఖాస్తుల మంజూరులో వాంకిడి మండల తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం, అలసత్వం ప్రదర్శిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్ విమర్శించారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కల్యాణలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న పేద కుటుంబాలకు నెలలు గడుస్తున్నా మంజూరు చేయకుండా దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం అన్యాయమన్నారు. లబ్ధి పొందాల్సిన పేద, మధ్యతరగతి కుటుంబాలను కార్యాలయాల చుట్టూ తిప్పుతూ వారి విలువైన సమయాన్ని వృథా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు అధికారుల తీరు మరింత భారంగా మారిందని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో పథకాన్ని అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ స్పందించి వాంకిడి మండల తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. వెంటనే దరఖాస్తులను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



విదేశీ పత్తి దిగుమతినీ నిలిపివేయాలి

దేశీయ పత్తి రైతులని ఆదుకోవాలి



ప్రజాపక్షం/బోథ్ : బోథ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విదేశీ కార్పొరేట్ కంపెనీలతో ఒప్పందం చేసుకొని భారతదేశంలోకి విదేశీ పత్తి దిగుమతిని ఆహ్వానించడం,దిగుమతి సుంకాన్ని ఎత్తివేయడం వల్ల దేశీయ మార్కెట్లలో పత్తి ధర దాదాపు క్వింటాలకు 1000 రూపాయల తగ్గిందని, పత్తి రైతులు ఆదాయాన్ని కోల్పోతున్నారని తెలిపారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రధాన పంటగా ఉన్న పత్తి రైతులను ఆదుకోవడానికి,ఆదిలాబాద్ జిల్లాలో కరువు మండలాలకు కేంద్ర ప్రభుత్వ సహాయంతీసుకురావడంలోబిజెపి.ఎంపీ ఎమ్మెల్యేలు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారుఇప్పటికైనా పత్తి రైతులను కాపాడుకోవడానికి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వాణిజ్య కొనుగోలు చేపట్టాలని,విదేశీ పత్తి దిగుమతిని ఆపకుంటే బిజెపి ఎంపీ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోడ్డు గంగారెడ్డి,కుచులాపూర్ గ్రామ సర్పంచ్ మైలి నారాయణ,ఉప సర్పంచ్,ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు సుద్దుల అరుణ్ రెడ్డి,రైతు నాయకుడు గడ్డల నారాయణ, ఉమేష్, దేవిదాస్, అనిల్, సాయి,సీనియర్ నాయకులు మహమ్మద్,మైనార్టీ మండల ప్రెసిడెంట్ అలిమోద్దిన్,తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

వన్‌పల్లి గొడవ కేసులో నిందుతుడి రిమాండ్

ప్రజాపక్షం/వీర్నపల్లి : పండుగల వేళ గ్రామాల్లో గొడవలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని వీర్నపల్లి ఎస్ఐ వేముల లక్ష్మణ్ స్పష్టం చేశారు. దసరా పండుగ రోజున నమోదైన కేసులో పోలీసులు పురోగతి సాధించారు. పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి, సాక్ష్యాధారాలను సేకరించిన అనంతరం ఈ ఘటనతో ప్రమేయమున్న దాసరి పోచయ్య (తండ్రి నాంపల్లి)ను అదుపులోకి తీసుకున్నారు. నిందుతుడిని న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ప్రజలు పండుగలను సామరస్యంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఈ సందర్భంగా ఎస్ఐ సూచించారు.

దేశ ప్రధాని మోడీపై చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

రాష్ట్ర బిజెపి నాయకులు రావుల రాంనాథ్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ లో బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రాంనాద్ మీడియాతో మాట్లాడుతూ నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ లో పలు అభి వృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తూ జరిగిన బహిరంగ సభ లో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మోడైన గీడైనా కొట్టుకపోవాల్సిందే అంటూ ఒక ప్రధానిని కించపరిచే విధంగా మాట్లాడడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తున్నది గతంలో కేసీఆర్ కూడా ఇదే విధంగా నరేంద్ర మోడీని పరుష పదాలతో మాట్లాడి ఈరోజు అడ్రస్ లేకుండా పోయాడు ఫామ్ హౌస్ లో కూర్చొని కాలయాపన చేస్తున్నాడు రేవంత్ నీ భాష మార్చుకోకుంటే రేపు నీకు కేసీఆర్ కు పట్టిన గతే పడుతుంది నీవు కూడా కొడంగల్లో ఫామోజు కట్టుకొని ఉండాల్సి వస్తుంది దేశమంతా జరుగుతున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకుపోతుంటే రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు ప్రతి రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో సైతం ఓటమిపాలు అవుతున్న కాంగ్రెస్ పక్కనున్న ఆంధ్రప్రదేశ్లో ఒక్క కౌన్సిలర్ స్థానాన్ని కూడా గెలుచుకోలేక డిపాజిట్లు పోగొట్టుకొని



పరువు పోతున్న సందర్భంలో తెలంగాణలో సైతం ప్రజలు మార్పు కోరుకుంటున్న అటువంటి సందర్భంలో రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక వాటిని ప్రజలు ఎక్కడ ప్రశ్నిస్తారని భయపడి ప్రజలను పక్కదారి పట్టిస్తూ అభివృద్ధి పథంలో దేశాన్ని ముందుకు తీసుకుపోతున్న నరేంద్ర మోడీని టార్గెట్ చేసుకొని కించపరిచే విధంగా మాట్లాడుతున్న రేవంత్ రేపు తెలంగాణ ప్రజలు నీకు గుణపాఠం చెప్తారని బిజెపి హెచ్చరిస్తున్నది దమ్ముంటే రాష్ట్రంలో జడ్పిటిసి ఎంపిటిసి హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏందో అర్థమవుతుంది వెంటనే ప్రధాని నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ క్షేమాపణ చెప్పాలని లేకుంటే తెలంగాణ ప్రజా కోర్టులో రేవంత్ రెడ్డికి శిక్ష తప్పదని రానున్నది తెలంగాణలో బిజెపి ప్రభుత్వమేనని తెలియజేశారు.

పండుగ వెలుగుల మధ్య సమ్మె చీకట్లు

29 రోజులుగా రోడ్డెక్కిన ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు!

17 వేల మంది ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్

ప్రజాపక్షం /నిర్మల్ రూరల్ : తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె 29వ రోజుకు చేరుకుంది. నెల రోజులకు చేరువవుతున్నా ప్రభుత్వం నుంచి ఆశించిన స్పందన లేకపోవడంతో ఉద్యోగులు ఆందోళన కొనసాగిస్తున్నారు. దీపావళి పండుగను సైతం కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోకుండా సమ్మె శిబిరంలోని టెంట్‌లోనే నిర్వహించడం వారి పరిస్థితికి అద్దం పడుతోంది.నిర్మల్ జిల్లా ఎన్‌హెచ్ఎం జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ సమ్మెలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలకు పిలిచి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జేఏసీ నాయకులు కోరుతున్నారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు ఇవే..రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 17 వేల మంది ఎన్‌హెచ్ఎం ఉద్యోగులందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.సమాన పనికి సమాన వేతనం



ప్రాతిపదికన 100 శాతం స్థూల వేతనం చెల్లించాలని కోరుతున్నారు. పెండింగ్‌లో ఉన్న 5 శాతం ఇంక్రిమెంట్, 8 శాతం లాయల్టీ బోనస్‌ను తక్షణమే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అదేవిధంగా 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలని,ఉద్యోగులందరికీ ఆరోగ్య బీమా సౌకర్యం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.పండుగలు, కుటుంబ వేడుకలకు దూరంగా ఉంటూ విధుల కోసం, హక్కుల కోసం పోరాటం చేస్తున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని జేఏసీ నాయకులు కోరుతున్నారు.లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కార్మికులకు రూ.42 వేల కనీస వేతనం చెల్లించాలి!

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ఆశా,అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన పథకం,గ్రామపంచాయతీ,మున్సిపాలిటీ,పారిశుద్ధ్య రంగాల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లు, కార్మికులకు కనీస వేతనం రూ.42 వేలు చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి. జయలక్ష్మి డిమాండ్ చేశారు.మంగళవారం నిర్మల్ పట్టణంలోని టీఎన్జీవో భవనంలో సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జనరల్ బాడీ సమావేశం గంగామణి అధ్యక్షతన నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన జయలక్ష్మి మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు సరైన వేతనాలు, ఉద్యోగ భద్రత,రిటైర్మెంట్ ప్రయోజనాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని,అన్ని రంగాల కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, జీవో నంబర్ 6ను అన్ని రంగాల కార్మికులకు వర్తింపజేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలకు కల్పిస్తున్న రిటైర్మెంట్ ప్రయోజనాలను ఇతర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కూడా వర్తింపజేయాలని అన్నారు.



భైంసాలో ఘనంగా సదర్ ఉత్సవాలు

ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్

ప్రజాపక్షం/భైంసా : భైంసా పట్టణంలోని గణేష్ నగర్ లో సోమవారం రాత్రి కిసాన్ సదర్ కమిటీ ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి.కార్యక్రమానికి ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రైతులు తమ దున్నపోతులను అందంగాలంకరించి,వాటిచే విన్యాసాలు చేయించడంతో కార్యక్రమం, ఉత్సాహభరితంగా ఆసక్తికరంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవర్ రామారావ్ పటేల్,మున్సిపల్ చైర్మన్ తుమ్మెల దత్తాత్రి,కౌన్సిలర్లు,ఇద్రిజ్ బేగ్‌లు మాట్లాడుతూ సదర్ త్సవాల నిర్వహించడం అభినందనీయమన్నారు.ఉత్సవాలకు వచ్చే సంవత్సరం నుండి మున్సిపల్ పాలకవర్గం తరఫున ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు.భైంసాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని,మాస్టర్ ప్లాన్ పై అపోహాలు నమ్మవద్దని,వారు ఎంఐఎం పార్టీపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.కొందరు ఎంఐఎం పార్టీకి తొత్తులుగా మారి అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆ ప్రచారాలను తిప్పికొట్టాల్సిన అవసరమందన్నారు. రైతులను నాయకులను సన్మానించారు.

ఆర్టిసి కార్మికుల కన్నీళ్లు తుడవండి

బకాయిలు వెంటనే చెల్లించండి!



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏ.రామచంద్ర రెడ్డి డిమాండ్ చేశారు.గత ఎనిమిదేళ్లుగా వేతన సవరణలు, కరువు భత్యాలు, అలవెన్సులు, సెలవుల నగదీకరణ, వేతన బకాయిలు తదితర ఆర్థిక ప్రయోజనాలు పెండింగ్‌లో ఉండటంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మూడు దశాబ్దాల పాటు ఆర్టీసీకి సేవలందించి పదవీ విరమణ పొందిన సుమారు 20 వేల మంది కార్మికులకు రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ పూర్తిస్థాయిలో అందలేదన్నారు. బకాయిల కోసం ఎదురుచూస్తూ ఇప్పటికే 400 మందికి పైగా మాజీ కార్మికులు మరణించారని పేర్కొన్నారు.మిగిలిన వారు తమ హక్కుల కోసం బస్ భవన్ చుట్టూ తిరగలేక కోర్టులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పుడు పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు.2017 వేతన సవరణ బకాయిలు చెల్లించాలని, 2021 వేతన సవరణ అమలు చేసి బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పెరిగిన వేతనాలకు అనుగుణంగా గ్రాట్యుటీ,టెర్మినల్ లీవ్ బెనిఫిట్స్, జీతాల వ్యత్యాసాలు చెల్లించడంతో పాటు పీఎఫ్ వాటా జమ చేసి అర్హులకు అధిక పింఛను అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.తార్నాక ఆసుపత్రిలో రిటైర్డ్ కార్మికుల వైద్య పరిమితిని రూ.4 లక్షల నుంచి రూ.6 లక్షలకు పెంచాలని, సూపర్ లగ్జరీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని కోరారు.మరోవైపు విధుల్లో ఉన్న కార్మికులపై పనిభారం పెరుగుతోందని, సిబ్బంది కొరతను పరిష్కరించకుండా అదనపు కిలోమీటర్లు తిప్పుతున్నారని విమర్శించారు.మహాలక్ష్మి పథకం అమలుతో నగదు ఆదాయం తగ్గిందనే కారణంతో డిపో అధికారులు కార్మికులను వేధిస్తున్నారని ఆరోపించారు.అనారోగ్యం,కుటుంబ అవసరాలకు కూడా సెలవులు మంజూరు చేయడం లేదని తెలిపారు.ఆర్టీసీ విలీన హామీని అమలు చేయడంతో పాటు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.మహిళా ప్రయాణికురాలు ప్రవీళిక ఘటన నేపథ్యంలో కార్మికులకు రక్షణ కల్పించేలా ప్రవీళిక పేరుతో ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి రిటైర్డ్,ప్రస్తుత కార్మికుల సమస్యలన్నింటినీ పరిష్కరించాలని ఏ.రామచంద్ర రెడ్డి విజ్ఞప్తి చేశారు.

నిర్మల్ గులాబీమయం..

రైతు గర్జనకు కదం తొక్కుతున్న గులాబీ దండు!

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ పట్టణం గులాబీ వర్ణాన్ని సంతరించుకుంది.బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రైతు గర్జన సభ నేపథ్యంలో పట్టణమంతా గులాబీ జెండాలు,భారీ ఫ్లెక్సీలు,స్వాగత తోరణాలతో సందడిగా మారింది. ప్రధాన రహదారులు, కూడళ్లు, ముఖ్యమైన ప్రాంతాల్లో పార్టీ జెండాలు రెపరెపలాడుతుండటంతో ఎక్కడ చూసినా గులాబీ సందడి కనిపిస్తోంది.రైతు గర్జన సభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న బీఆర్ఎస్ నాయకులు భారీ జనసమీకరణే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.ఎన్టీఆర్ మినీ స్టేడియంలో సభా వేదిక నిర్మాణం,కార్యకర్తలు, రైతులకు అవసరమైన సౌకర్యాలు, పార్కింగ్ తదితర ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానుండటంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.నిర్మల్ జిల్లాతో పాటు పొరుగు జిల్లాల నుంచి కూడా కార్యకర్తలు, నాయకులు, రైతులను పెద్ద సంఖ్యలో తరలించేందుకు నేతలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.నిర్మల్ నియోజవర్గ ఇంచార్జ్ రాంకిషన్ రెడ్డి,మాజీ ఎంపీ బాల్క సుమన్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సభా ఏర్పాట్లను పరిశీలించి నాయకులకు పలు సూచనలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల ముందుకు తీసుకెళ్లడమే రైతు గర్జన ప్రధాన ఉద్దేశమని బీఆర్ఎస్ నాయకులు పేర్కొంటున్నారు.మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సైతం రైతులు,పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు రామ్ కిషన్ రెడ్డి, జాన్సన్ నాయక్, నల్ల వినయ్ రెడ్డి, మారుగొండ రాము,తదితరులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.రైతు గర్జన సభతో నిర్మల్ గడ్డపై బీఆర్ఎస్ తన రాజకీయ బలాన్ని చాటుకుంటుందా? కేటీఆర్ సభకు ఎంతమంది తరలివస్తారు? అన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చగా మారింది.



పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : మండలంలోని చిన్నకల్వల గ్రామంలో వెంకటేశ్వర జిన్ని మిల్లు యందు భారత ప్రతి సంస్థ సీసీఐ చే ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ రైతులు నాణ్యమైన భక్తిని కొనుగోలు కేంద్రాన్ని తీసుకు వచ్చి ప్రభుత్వం అందిస్తున్న కనీస మద్దతు ధర క్వింటాల్ కు రూ.లు 8667/ పొందవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుని కార్యదర్శి ఎన్ మనోహర్ సిసిఐ అధికారి రత్నాకర్ యజమాని శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ సూపర్వైజర్ ప్రేమ్ కుమార్,రైతులు పాల్గొన్నారు.

రహదారులపై ధాన్యం ఆరబెట్టి ప్రమాదాలకు తావివ్వొద్దు

జిల్లా ఎస్పి డి.వి. శ్రీనివాసరావు

ప్రజాపక్షం / మెదక్ : జిల్లాలో రహదారులపై వరి ధాన్యం ఆరబెట్టడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. కొంతమంది రైతులు ధాన్యాన్ని రహదారులపై ఆరబెట్టడం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడమే కాకుండా వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ధాన్యం చుట్టూ రాళ్లు పెట్టడం, నల్లటి పాలిథిన్ కవర్లతో కప్పడం వల్ల ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనదారులు వాటిని గుర్తించలేక ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని వెల్లడించారు. రహదారులపై ధాన్యం ఆరబెట్టడం ఇతరుల ప్రాణాలకు ముప్పుగా మారుతుందని స్పష్టం చేశారు. రైతులు రహదారులను వినియోగించకుండా గ్రామ పంచాయతీ ప్రాంగణాలు, ఖాళీ స్థలాలు లేదా రహదారులకు దూరంగా ఉన్న సురక్షిత ప్రదేశాల్లో ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని, రైతులు తమ భద్రతతో పాటు ఇతరుల ప్రాణాల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రమాదాల నివారణకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

రజాక్ పల్లిలో ఉచిత హెల్త్ క్యాంప్

ప్రజాపక్షం/నిజాంపేట : నిజాంపేట మండలం పరిధిలోని రజాక్ పల్లి గ్రామంలో మంగళవారం రోజున లయన్స్ క్లబ్ అఫ్ రామయాంపేట ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కనకరాజు సహకారంతో మల్లారెడ్డి హాస్పిటల్ వారిచే ఉచితంగా డెంటల్, కంటి, జనరల్, పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఎస్ఐ రాజేష్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు భాను ప్రకాష్‌రెడ్డి డిస్ట్రిక్ట్ చైర్మన్ లు లయన్ లక్ష్మణ్ యాదవ్, లయన్ కైలాసం రామాయంపేట లయన్స్‌క్లబ్ అధ్యక్షులు లయన్ జీడి తిరుపతి, డైరెక్టర్ లు లయన్ బట్ట మహేష్, నవీన్ పాల్గొన్నారు.

నేర నియంత్రణపై నిఘా ఉంచుతూ మెరుగైన సేవలందించాలి

జిల్లా ఎస్పి మహేష్ బి గితే

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : నేర నియంత్రణపై నిఘా ఉంచుతూ ప్రజలకు మెరుగైన సేవలందించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే సూచించారు. మంగళవారం ఇల్లంతకుంట, బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది విధులు, కేసుల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేర నియంత్రణపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రౌడీ షీటర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలని ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన కేసుల్లో ఏలాంటి జాప్యం చేయకుండా కేసులు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డులు, రిజిస్టర్లను క్రమబద్ధంగా నిర్వహించడంతో పాటు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కేసులకు సంబంధించిన వాహనాలను భద్రపరచాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ అధికారి , సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ నాగేశ్వరరావు, శ్రీనివాస్, ఎస్సై ఉపేంద్ర చారి, రమాకాంత్, లక్పతి పాల్గొన్నారు.



ప్రజావాణి ఫిర్యాదుపై పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్

ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ : ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదుపై జిల్లా అదనపు కలెక్టర్ డా.అశ్విని తనాజీ వాకాడే మంగళవారం కరీంనగర్ లోని హుస్సేనిపుర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో నెలకొన్న పరిస్థితులను పరిశీలించి విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులను త్వరితగతిన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.



వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యువతదే కీలకపాత్ర

ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ : 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో యువత కీలక పాత్ర పోషించాలని జిల్లా అదనపు కలెక్టర్ డా.అశ్విని తనాజీ వాకాడే పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ వాటి నిర్మూలనకు విద్యార్థులంతా నడుం బిగించాలని సూచించారు. కరీంనగర్‌లోని ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన యూత్ పార్లమెంట్ సదస్సుకు అమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి విద్యార్థులు తమవంతు బాధ్యతగా కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. యూత్ పార్లమెంట్ వంటి కార్యక్రమాల్లో విద్యార్థులు నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక సమస్యలపై అవగాహన పెంపొందించేందుకు దోహదపడుతాయని తెలిపారు. 2047 వికసిత్ భారత్ సంకల్పంలో భాగస్వాములై బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు.



ఎక్సైజ్ కేసుల వాహనాలకు బహిరంగ వేలం

11న సుల్తానాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో వేలం పాట నిర్వహణ



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలకు ఈ నెల 11వ తేదీన బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు సుల్తానాబాద్ ఎక్సైజ్ సీఐ రూపా తెలిపారు.బుధవారం ఉదయం 10 గంటలకు సుల్తానాబాద్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి (డీపీఈఓ) పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో ఈ వేలం ప్రక్రియ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.వేలం పాటలో పాల్గొనదలిచిన ఆసక్తి గల వ్యక్తులు తమ ఆధార్ కార్డు జిరాక్స్‌ను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు.అలాగే తాము బిడ్ చేయదలిచిన వాహనం విలువలో 50 శాతం ఈఎండీ (ఎర్నెస్ట్ మనీ డిపాజిట్) మొత్తాన్ని ముందస్తుగా డిపాజిట్ చేసిన అనంతరం మాత్రమే వేలంలో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు.స్వాధీనం చేసుకున్న వాహనాలను తక్కువ ధరలో పొందేందుకు ఈ వేలం మంచి అవకాశమని, ఆసక్తి ఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సుల్తానాబాద్ ఎక్సైజ్ అధికారులు కోరారు.

ప్రజలకు సంక్షేమ పథకాలు చేరవేయడమే లక్ష్యం

మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు గాంధీనగర్‌లో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు మరింత సులభంగా ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.మున్సిపల్ కమిషనర్ రమేష్,జిపిఓ మహేందర్ రెడ్డి,వార్డు ఆఫీసర్ రమేష్,కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు గోరే, అర్హులైన లబ్ధిదారులు, పాల్గొన్నారు.



ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : మండలంలో ఆర్థిక సమ్మిళితంపై అవగాహన కార్యక్రమాన్ని ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామంలో గ్రామసభ నిర్వహించారు.మంగళవారం తెలంగాణ గ్రామీణశాఖ మేనేజర్ శ్రవణ్‌లక్ష్మి ,ఫీల్డ్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి పాల్గొనగా వీఐడిఎస్ ,సీఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ శ్రీకాంత్,శ్రవణ్,ప్రసాద్ మాట్లాడారు.ప్రతి ఒక్కరికి బ్యాంక్ ఋణాలు,బీమా,పెట్టుబడులు వంటి ఆర్థిక సేవలు అందుబాటులోకి తీసుకురావడం తమ లక్ష్యం అన్నారు. ప్రజలకు తమ ఆదాయాన్ని సక్రమంగా వినియోగించుకోవడంతో పాటు భవిష్యత్ అవసరాల కోసం పొదుపు అలవర్చుకోవాలని సూచనలు చేశారు.బ్యాంకింగ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో గ్రామస్థులు,ప్రజాప్రతినిధులు అధికారులు ఉన్నారు.

ఆరుతడి పంటలను సాగులోకి తీసుకురావాలి

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : ఆరుతడి పంటలను కూరగాయల తోటలను రాజన్నసిరిసిల్లా జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ స్వయంగా పరిశీలించారు.మంగళవారం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ఆమె పర్యటన చేశారు. సర్పంచ్ కొండరమేష్ స్వాగతం పలికారు.ఆరుతడి పంటను సాగు చేస్తున్న రైతు గుర్రాల సత్తిరెడ్డి దంపతులను వ్యవసాయానికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు.తక్కువ నీటిలభ్యత ఉన్న పరిస్థితిలోను సాగు చేస్తున్న ఆ దంపతులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.ఎలోనినో ప్రభావం కారణంగా వాతావరణ పరిస్థితిలో మార్పులు నీటికొరత ఏర్పడె అవకాశాలు ఉన్నందున రైతులు నీటి వినియోగాన్ని తగ్గించే ఆరుతడి పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అష్టల్‌భేగం,తహసీల్దార్ దివ్య జ్యోతి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండోజు సత్తయ్య,మండల వ్యవసాయాధికారి రాజశేఖర్,గ్రామ సర్పంచ్ కొండ రమేష్‌గౌడ్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు ,అధికారులు,ప్రజాప్రతినిధులు కలెక్టర్ వెంట ఉన్నారు.

సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాని పునరుద్ధరించాలి

సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రేగుల సంజీవ్ కుమార్



ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల : సిపిఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు తమ పోరాటం ఆగదని సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రేగుల సంజీవ్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్‌లో వివిధ శాకలో పని చేస్తున్న సిపిఎస్ ఉద్యోగులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నవంబర్ 17న నిర్వహించనున్న సామూహిక సెలవు, శాంతియుత ధర్మదీక్ష కార్యక్రమంలో జిల్లాలోని సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమానికి సంఘీభావం తెలిపాలని పిలుపునిచ్చారు. సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులకు ఎదురవుతున్న సమస్యలను వివరిస్తూ పాత పెన్షన్ విధానం సాధన కోసం ఐక్యంగా పోరాడాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కత్తి రమేశ్, మహిళా విభాగం అధ్యక్షురాలు చాడ ప్రత్యూష రెడ్డి, జిల్లా కోశాధికారి సంపత్, జిల్లా కార్యదర్శులు మహేశ్ గౌడ్, జీవన్ పాల్గొన్నారు.

నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన : నరేష్ రెడ్డి

ప్రజాపక్షం/శంకరపట్నం: నూతన ఎస్ఐగా నందిరెడ్డి నరేష్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు కరీంనగర్ టూ టౌన్ నుంచి బదిలిపై రాగా ఇక్కడ పనిచేసిన శేఖర్‌రెడ్డి టూ టౌన్ కు బదిలీ అయినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఏస్ఐ సంపత్,హెడ్ కానిస్టేబుళ్లు మోహన్,శ్రీనివాస్,కానిస్టేబుళ్లు సరిత,అంజలి,ఇతర పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐకి స్వాగతం పలికారు.

కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా గుమ్మడి శ్రీదేవి



ప్రజాపక్షం/చిట్యాలఃజ యశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా చిట్యాల మండలానికి చెందిన గుమ్మడి శ్రీదేవి నాలుగ వసారి ఎంపికయ్యారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతా నికి, పార్టీ కార్యక్రమాల విజయవంతానికి ఆమె చేసిన కృషిని గుర్తించిన రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఈ నియామకం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి మరోసారి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్ప గించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్య క్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలి పారు. భూపాలపల్లి ఎంఎల్‌ఏ గండ్ర సత్యనారా యణ రావు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వర్ణలత, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు కరుణాకర్‌కు ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రజ ల్లోకి తీసుకెళ్తూ, మహిళలకు వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఎంపేడులో అక్రమ రవాణాపై పాలకవర్గం సీరియస్



ప్రజాపక్షం/టేకుమట్లఃజ యశంకర్ భూపాలపల్లి జిల్లా మండలం ఎంపేడు గ్రామంలో గత కొన్ని రోజులుగా అక్రమంగా సాగుతున్న ఇసుక రవా ణాపై గ్రామ పంచాయతీ పాలకవర్గం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో మంగళ వారం రోజున ఇసుక ట్రాక్టర్ యజమానులను, సంబంధిత వ్యక్తులను పంచాయతీ కార్యాలయా నికి పిలిపించి పాలకవర్గం ప్రత్యేక సమావేశం నిర్వ హించింది. ఈ సందర్భంగా పాలకవర్గం మాట్లా డుతూ గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా ఇసు కను తరలించడం వలన భూగర్భ జలాలు దారు ణంగా పడిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల వలన భూగర్భ జలాలు సరిగ్గా పెరగకపోగా, ఇలా అక్ర మంగా ఇసుక తోడేస్తే రాబోయే రోజుల్లో గ్రామంలో తీవ్రమైన తాగు, సాగునీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇప్పటి వరకు జరిగినదాన్ని పక్కనపెట్టి, ఇకపై ఎవరైనా అక్ర మంగా ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ ఇసంపెల్లి హారిక, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తేల్చి చెప్పారు.

సత్యనారాయణ కుటుంబానికి ఆర్యవైశ్య ప్రముఖుల పరామర్శ

ప్రజాపక్షం/నెక్కొండఃనెక్కొండ మండల కేంద్రా నికి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి చిదురాల సత్య నారాయణ మృతి పట్ల ఆర్యవైశ్య ప్రముఖులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామ ర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తాటిపల్లి శివకుమార్, రాము, దొడ్డ విజయ్, నగేష్, కృష్ణమూర్తి,శివయ్య, భాస్కర్, శ్యాంసుం దర్, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోలీస్ క్రికెట్ పోటీల్లో సత్తా చాటాలి



ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ : ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న 5వ రాష్ట్రస్థాయి పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్–2026 లో పాల్గొనేందుకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ తరపున క్రికెట్ జట్టును ఎంపిక చేశారు.ఈ జట్టుకు గీసు గొండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ డి.విశ్వేశ్వర్ నాయ కత్వం వహించనున్నారు.ఈ సందర్భంగా ఎంపికైన క్రికెట్ జట్టు సభ్యులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ అభి నందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో క్రీడా స్ఫూర్తితో ఆడి, ఉత్తమ ప్రతిభ కనబరిచి వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జట్టు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

బాలికల అక్రమ రవాణా బాల్య వివాహాలు, లైంగిక వేధింపులపై సదస్సు



ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ : మానవ బాలల అక్రమ రవాణా నిర్మూలనపై అలాగే బాల్య వివాహాలు, బాలిక లపై లైంగిక వేధింపులు, సైబర్ క్రైమ్ మొదలగు అంశా లపై ఎఫ్ఎంఎం సాంఘిక సేవ సమితి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో, ఎంజేపీ టీబీసీఆర్ స్కూల్ (గర్ల్స్) ఆరెపల్లి, పైడిపల్లి నందు గల తెలంగాణ బ్యాక్ వార్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ ప్రిన్సిపల్ ఎం.సరిత అధ్యక్షతన ఈ సమావేశం జరిగినది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వరంగల్ బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ వసుధ మాట్లాడుతూ భారత దేశంలో ఎక్కువ బాలికలు సోషల్ మీడియాకు అడిక్ట్, లవ్ పేరు మీద, టీవీ స్టార్, సినిమా స్టార్ , ఆశతో గొప్ప ఉద్యోగాలని మానవ, బాలల అక్రమ రవాణకు గురవుతున్నారని, ఇన్ స్టాగ్రామ్ , ఆన్ లైన్ చాటింగ్,ఒక ప్రదేశం నుంచి ఇంకొక ప్రదేశా నికి పని పేరు మీద, ఉద్యోగం పేరు మీద, మ్యారేజ్ మ్యాట్రిమోనీ పేరా, ఇతర దేశాలలో, ఉద్యోగాల ఆశ చూపి మభ్యపెట్టి వారిని ఇండియా నుండి ఇతర దేశా లకు, ఇతర రాష్ట్రాలకు, పంపిస్తూ వారిని లైంగికంగా వేధిస్తూ వారి పట్ల హింస నేరా ప్రవృత్తి కలిగి నేర చరిత ముఠాలు సైబర్ నేరగాళ్లు అవయవాల దోపిడితోపాటు, వ్యభిచారులుగా, వెట్టి చాకిరి పనికి కార్మికులుగా, దుర్భర జీవితాలుగా మారుస్తూ కొన్ని ముఠాలు నష్టప రుస్తున్నాయని చెప్పారు. అలాగే మహాత్మా జ్యోతి రావు పూలే గురుకులంలో సమావేశం పెట్టి బాలికలందరికి అలాగే ఏదైనా బాలికలకు ప్రమాదం, ఆపద వచ్చినట్ల యితే ఉచిత టోల్ ఫ్రీ నెంబర్స్ 100, 1098, 181, 112, 181, 1930 లకు ఫోన్ చేసి సాయం పొందా లని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. జ్యోతి రావు పూలే ప్రిన్సిపల్ ఎం. సరిత,వరంగల్ జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ (సిడబ్ల్యుసి) వసుధ ఏ హెచ్ టి యు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓ .రమేష్ ఏసుమా ముల, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి మృతి



ప్రజాపక్షం/లింగాలఘణపురం: మండలం లోని కిష్ట గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలేని రామచంద్రారెడ్డి మృతిచెందగా, మంగళవారం పార్టీ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆయన మృతి పట్ల పార్టీకి తీరనిలోటని, వారు పార్టీ కార్యక్ర మంలో చురుకుగా పనిచేసే పార్టీ గెలుపు కోసం ముందు అంజలి నడిచేవారని వారిని కొనియాడారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చౌదర పల్లి శేఖర్ మాజీ మండల అధ్యక్షులు ఏదునూరి వీరన్న స్థానిక సర్పంచ్ భూక్య నరసింహ ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కరుణాకర్, గంగిడి రవీందర్ రెడ్డి, కన్నబోయిన రామచంద్ర ,గంగిడి ఇంద్రారెడ్డి, వార్డు సభ్యులు ధరావత్ రమేష్, మేకల రవి, వసపో తుల రాజు, లకవత్ రవీందర్, పార్టీ నాయకులు ధరా వత్ గణపతి, భూక్య యాదగిరి, ఐలేని తిరుమల్ రెడ్డి, నిమ్మ రాంరెడ్డి, సురేష్ రెడ్డి,చెప్పుల నారప్పరెడ్డి, ఐలేని రవీందర్ రెడ్డి, గంగిడి సంజీవరెడ్డి, నీలా సైదయ్య, కన్నె బోయిన మధు, ముహూర్తాల శీను, ఐలేని లింగారెడ్డి, గంగిడి వెంకట్ రెడ్డి, బోనోతు రాజేందర్, ఐలేని చిన్న రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేల ఆరోగ్యమే లక్ష్యంగా రైతు క్షేత్ర బడి శిక్షణ



ప్రజాపక్షం/కాటారం: రతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ భూసారాన్ని పరిర క్షించి అధిక దిగుబడులు సాధించే లక్ష్యంతో నిర్వహి స్తున్న రైతు క్షత్ర బడి ఎఫ్ఎఫ్ఎస్ శిక్షణా కార్యక్రమం మూడో రోజు మంగళవారం ఆర్వి రేగుల గూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు.202627 ఆర్థిక సంవత్సరానికి సంబందించి ఆత్మ పథకంలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్నిచేప ట్టారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు రైతు లకు పలు అశాలపై అవగాహన కల్పించారు నేల ఆరోగ్య కార్డుల ప్రాముఖ్యత,మట్టి నమూనాల పరీక్షల ద్వారా భూమిలోని పోషక విలువలను గుర్తించడం వాటి ఆదారంగా సమతుల్య ఎరువుల వినియోగం చేవ ట్టడం ల్ల కలిగే ప్రయజనాలను వివరించారు.అలాగే బూసారాన్ని పెంపొందించేందుకు జీలుగు వంటి పచ్చి రొట్ట ఎరువుల పంటలను సాగు చేయాలని సూచిం చారు.కూరగాయల సాగులో ఆదునిక పద్ధతులనుపా టించాలని రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తూ సేంద్రియ వ్యవసాయానికి ప్రాదాన్యత ఇవ్వాలని సూచించారు.

ప్రకృతి అనుకూల వ్యవసాయ పద్ధతుల ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటుపెట్టుబడి ఖర్చు లను తగ్గించుకోవచ్చని వివరించారు.వేపనూనె పిచికా రిపై ప్రత్య ప్రదర్వన శిక్షనలో భాగంగా గ్రామానికి చెందిన ప్రగతిపీల రైతు దోమ తిరుపతి వరి పొలంలో వేపనూనెపిచికారిపై వ్యవసాయ అదికారులు ప్రత్యక్ష ప్రదర్వన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ రైతులు,ఎఫ్ఎఫ్ఎస్ ద్వారా ఎంపికైన రైతులు,కాటారం మండల వ్యవసాయ అధికారి,వ్యవ సాయ విస్తరణ అధికారి పాల్గొన్నారు.

జాఫర్‌గఢ్‌కు మరల బ్యాంక్ ఆఫ్ బరోడా రావాలి

ప్రజాపక్షం/జాఫర్‌గఢ్: జాఫర్‌గఢ్ గ్రామానికి చెందిన బ్యాంక్ ఆఫ్ బరోడా గత కొన్ని సంవత్సరాల క్రితం ఘనపురం కు బదిలీ అయింది. మరల జాఫర్‌గఢ్ గ్రామానికి బ్యాంక్ రావాలని కోరుతూ హైదరాబాద్ హెడ్ ఆఫీస్ టీజీఎన్ డీజీఎం శ్రీ సానిల్ గారిని కలిసి గ్రామంలో సేకరించిన సంతకాల పత్రాన్ని అందజేయడం జరిగింది. దీనిపై డీజీఎం సానుకూలంగా స్పందిస్తూ, నాలుగైదు రోజుల్లో జాఫ ర్‌గఢ్ గ్రామానికి విచ్చేసి స్థలం, భవనాన్ని పరిశీలించి, బ్యాంక్ వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొత్వాల కుమార్, మామిండ్లపల్లి బ్రహ్మం పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన పుట్ట మధు



ప్రజాపక్షం/మహాదేవపూర్: మండలంలోనిపలుబాధిత కుటుంబా లను మంగళవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శిం చారుసీ సందర్భంగా బెగ్లూర గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన సుంకె లక్ష్మి,సంగం నారాయణ,పాస్టర్ బి జోసెఫ్‌లు మరణించగా వారి కుటుంబాను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం బ్రాహ్మణపల్లి ఎస్సీ కాలనిలో బిఆర్ఎస్ పారీట నాయకుడు పేట రాజు తండ్రి లస్మయ్య,ఇటీవల మరనించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు,మహిళా నాయకురాలు కేదారి గీతా బాయి, నాయకులు లింగంపెల్లి శ్రీనివాస్ రావు, సుంకె మధు,వెన్న పెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ప్రజాపక్షం/మంగపేట: తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అధ్య క్షులు పైడాకుల అశోక్, మంగపేట మండల అధ్యక్షులు చేట్టిపెల్లి వెంకటేశ్వర్లు సూచనల మేరకు మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మంగళవారంకాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు బడిశా ఆదినారాయణ ఆర్టిఐ చైర్మన్ బండ జగన్ మోహన్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబా లకు అండగా నిలుస్తూ, ప్రజలకు మెరుగైన సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కంకణబద్ధమై పనిచేస్తోందని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథ కాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యామని ఈ సంద ర్భంగా ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు సున్నం ఆనందం, కాంగ్రెస్ నాయకులు సోయం ఈశ్వర్ రావు, శీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కరువు మండలాల ప్రకటనలో ప్రభుత్వ వివక్ష

ప్రజాపక్షం/భూపాలపల్లి : కరువు మండలాల ప్రకటనలో కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపుతోందని, రైతులకు సాగునీరు అందించ డంలో నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి విమర్శించారు. మంగళవారం భూపాలపల్లిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పలిమెల, మహాముత్తారం, మహాదేవపూర్, కాటారం మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, గణపురం, మొగుళ్ల పల్లి, రేగొండ, చిట్యాల, మండలాలను విస్మరించడం సరికాదన్నారు. జిల్లాలో కరువు ప్రభావం ఉన్న గణపురం, మొగుళ్లపల్లి, రేగొండ, చిట్యాల, మండలాలను కరువు మండలాలుగా ఎందుకు ప్రకటించలే దని ప్రశ్నించారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పట్టణ మాజీ అధ్య క్షుడు కటకం జనార్ధన్, టిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డి, సెగ్గం సిద్ధు, కౌన్సిలర్ బొంతల సతీష్, మహిళా నాయకురాలు మాదాసి తిరుపతమ్మ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.